సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,22 ఫిబ్రవరి 2024


# అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ సీజ్



**రూ.3లక్షల 87వేల విలువైన 215 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం**

**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఎన్ సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు తాటాకులగూడెం చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఏబి అధికారులు తెల్లవారుజామున రేషన్ బియ్యం లారీని పట్టుకుని జీలుగుమిల్లి పోలీసులకు అప్పగించారు. వారి నుంచి సమాచారం తెలుసుకున్న తాము పంచనామా నిర్వహించినట్లు వెల్లడించారు. ఆంధ్ర రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ నుంచి తెలంగాణలోని అశ్వరావుపేట మీదుగా తెలంగాణ ఆంధ్ర చెక్ పోస్ట్ నుండి కాకినాడ జిల్లా బిక్కవోలు గ్రామంలో కోళ్ల ఫారాలకు రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. ఏపీ 16టీసీ 8557 నెంబర్ గల లారీలో 215 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని నిత్యావసర సరుకుల చట్టం 1955 సెక్షన్ 7(1) 6(ఎ ) కేసు నమోదు చేయడమైనదని తెలిపారు. రేషన్ బియ్యం విలువ రూ.3 లక్షల 87వేలు మరియు లారీ విలువ సుమారు 5 లక్షలు వేరసి మొత్తం రూ 8 లక్షల 87 వేల విలువ ఉంటుందని దీనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వో బుల్లబ్బాయి, వీఆర్ఏ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనం చేసేలా ప్రోత్సహించాలి







## నాణ్యతతో కూడిన ఆహారం అందించండి..

**డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్**

**బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్:** విద్యార్థులు పుస్తక పఠనం చేసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ సూచించారు. మండలంలోని బుసరాజుపల్లి గురుకుల గిరిజన సంక్షేమ పాఠశాలలో రూ.10లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని బుధవారం ఆయన ప్రారంభించారు. డిజిటల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన ఫర్నిచర్,పుస్తకాలనుఆయనపరిశీలించారు. విద్యార్థులు డిజిటల్ లైబ్రరీకి వచ్చి పుస్తక పఠనం చేసేలాగా ఉపాధ్యాయులు కొంత భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాలఆవరణలో క్రీడామైదానం మెరుగు పరచడానికి, డైనింగ్ హాల్ ఏర్పాటుకు ఖాళీగా ఉన్న మూడు రూమ్ లను కలిపిడైనింగ్ హాలుగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ డిడి నాయుడిని ఆదేశించారు.లైబ్రరీ మెయింట్ నెన్స్‌కు మంజూరు చేసిన నగదును క్రొత్త పుస్తకాలు కొనుగోలుకు ఖర్చు చేయాలనిఖర్చుచేసిన నగదునురిజిష్టర్‌లోనమోదుచేయాలని ఆదేశించారు. లైబ్రరీలో ఉన్న వైట్ బోర్డుకు బ్లాక్ రంగువేయించి మంచి స్లోగన్స్‌ను ప్రతిరోజు డిస్‌ప్లే చేయాలన్నారు.అనంతరం గిరిజన బాలికల గురుకుల పాఠశాల భోజనశాలలో వండిన ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించి నాణ్యతతో ఉండాలనిఆదేశించారు.త్రాగునీరు స్వచ్ఛంగా ఉండేలాగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రిన్సిపాల్‌ని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి ఇక్కడ పిల్లలు ఆటలు ఆడుతున్నరా అని ఆరా తీయగా,ఖో ఖో, కబడ్డీతో పాటు వాలీ బాల్ అడుతున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. గ్రౌండ్‌అభివృద్ధి చేసే విషయంపై సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడుతూవారికి పలు సూచనలుచేశారు.ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్‌రజనీబాయ్,ప్రధానోపాధ్యాయురాలు ఎస్.విజయలక్ష్మి,సర్పంచ్‌యం.రామలక్ష్మి,యంపిడివోప్రవీణ్,తహశీల్దారు వెంకటేశ్వర్లు, యంఈఓ బాబూరావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నేతలతో పవన్ కళ్యాణ్ భేటీ







## - తనకు సహకరించాలని కోరిన జనసేనాని

**భీమవరం,మేజర్‌న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భీమవరంలో పర్యటించారు. భారీ కాన్వాయ్‌తో నాయకులు,కార్యకర్తలు,అభిమానులు వెంటరాగ టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి నివాసం చేరుకుని వారి ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, టిడిపి ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు,మాజీ ఎమ్మెల్యేలు కలువపూడి శివ, ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు, నాయకులు పొత్తూరి రామరాజు, వలవల బాబ్జీ తదితరులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యంగా ఉమ్మడిగా ఎన్నికలకు వెళ్దామని,ఇతర అంశాలపై చర్చించారు.

అనంతరం బ్యాంకు కాలనీలోని టిడిపి మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు నివాసం వెళ్లి పలు అంశాలపై చర్చించారు. తొలుత హెలిపాడ్ వద్ద జనసే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, పిఎసి సభ్యులు కనకరాజు సూరి,నాయకులు బండి రమేష్ కుమార్, తిరుమల బాబీ, చెనమల చంద్రశేఖర్, జుత్తిగ నాగరాజు, వీరవాసరం జడ్పీటీసీ గుండ జయప్రకాష్,వీరమహిళలు పవన్ కళ్యాణ్‌కు పుష్పగుచ్ఛం, పూలదండలతో స్వాగతం పలికారు. - తమ్ముళ్లు ఆగ్రహం - జిల్లా టిడిపి అధ్యక్షురాలు నివాసానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ జిల్లా నాయకులతో కొద్ది సమయం మాట్లాడిన తరువాత పట్టణ, మండల పార్టీ నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులను, కార్యకర్తలను కలువకుండా నేరుగా వెళ్లిపోయారు. దీనిపై టిడిపి కేడర్ ఆగ్రహం వ్యక్తం చేసి నాయకులను నిలదీశారు. వీరవాసరం మండలం నాయకుడు వీరవల్లి చంద్రశేఖర్, పట్టణ నాయకుడు మెంటే గోపి తదితరులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ టిడిపి కార్యకర్తలను కలవకుండా వెళ్లిపోవడమేటని ఈ మాత్రం దానికి తమను సమావేశానికి ఎందుకు రప్పించారని మండలాల వారీగా పవన్ కళ్యాణ్ తో సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి కేడర్ ను సముదాయించి సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. పవన్ అత్యవసరంగా ఢిల్లీ పర్యటన వెళ్లాల్సి ఉన్నందున సమావేశం నిర్వహించలేదని అన్నారు.

## మృతి చెందిన హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం



ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏలూరు జిల్లా హోంగార్డ్ యూనిట్ నందు పనిచేస్తున్న హోమ్ గార్డ్ 375 వై.లక్ష్మణ రావు గత నెల29వ తేదిన అనారోగ్య కారణంతో మరణించడంతో వారి తల్లికి.చెక్కు అందజేశారు.హోంగార్డ్‌తల్లి నాగమణికి 5లక్షల 45వేల990రూ.లు చెక్కును హోంగార్డ్ సంక్షేమ నిధుల నుండి జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన హోం గార్డ్ కుటుంబానికి ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే నిమిత్తంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఏ.అర్.అర్.ఐ.పవన్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రి వనిత



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్ :**ద్వారకా తిరుమలమండలం ఐ.ఎస్. జగన్నాధపురం కొండపై శ్రీ లక్ష్మి నరింహస్వామి వారిని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత బుధవారం దర్శించుకు న్నారు.హోంమంత్రికి దేవస్థాన అధికారులు ఆలయ లాంచనాలతో స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించారు. స్వామిని దర్శించుకున్న అనంతరం మంత్రికి వేద ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానే టి వనితకు స్వామి వారి ప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు. స్వా మివారి కరుణా, కటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, సంతో షంగా జీవించాలని ఆమె కోరుకున్నారు. అనంతరం ద్వారకా తిరు మల మండలంలో గ్రామాల పర్యటనను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాంఘీక సంక్షేమ కళాశాల బాలికల నూతన వసతి గృహం ప్రారంభం..

**విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి..**
**ఎంపి కోటగిరి శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్.**





**కామవరపుకోట/ఏలూరు,మేజర్‌న్యూస్:**రాష్ట్రప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తున్నట్లు ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ తెలిపారు.బుధవారంజంగారెడ్డిగూడెం కామవరపు కోట మోడల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సాంఘీక సంక్షేమ శాఖ మరియు కాలేజియేట్ ఎడ్యుకేషన్‌తో నిర్మించిన ప్రభుత్వ సాంఘీక సంక్షేమ కళాశాల బాలికల నూతన వసతి గృహాన్ని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంనాడు–నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధితోపాటు విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేసిందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు వారి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత విద్యాభోదనలు పొందవచ్చన్నారు.

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీగోడ ఏర్పాటు చేయడానికి ఎంపి నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరుచేస్తారని తద్వారా ప్రహరీగోడను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యకు కల్పిస్తున్న అనేక సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు నాణ్యతగల విద్యను ,భోజన వసతులు కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమానికి ముందు ఎంపి కోటగిరి శ్రీధర్, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కలిసి హాస్టల్ గదులను ఏర్పాటు చేసిన పర్నిచర్ ను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో ముఖా ముఖీగా మాట్లాడారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెడిభానుప్రకాష్,కళాశాలప్రిన్సిపాల్‌డా. విజయ బాబు, వార్డెన్ అంజనా, స్థానిక ప్రముఖులు విజయరాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప.గో. జిల్లాలో 15 సీట్లు గెలుస్తాం

**పవన్‌కళ్యాణ్‌తో భేటీలో ఎమ్మెల్యేడాక్టర్ నిమ్మల వెల్లడి**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** భీమవరంలో బుధవారం టిడిపి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పర్యటించారు. ఆయన నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి నివాసానికి వెళ్లి ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌ను పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కలిసి సత్కరించారు.

రైతుల సమస్యలు వివరిస్తూ టేకుతో తయారుచేసిన ఎడ్ల బండిని బహుకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలకు 15 గెలిచి ఇస్తామని జనసేన అధినేతపవన్ కళ్యాణ్‌కు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ముందుగా పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు వ్యక్తపరిచారు. రాష్ట్రం నుంచి జగన్ విముక్తి ఆంధ్రప్రదేశ్ మేలు కోసం టిడిపి జనసేన కలయిక అవసరమనే క్లారిటీతోపవన్ కళ్యాణ్ ఉన్నారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.టిడిపి,జనసేన శ్రేణుల్లో కమ్యూనికేషన్ లేకుండా వార్డు, గ్రామ,మండల నియోజకవర్గ స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారని తెలిపారు. రాష్ట్రంలో అరాచకత్వం, అవినీతి పెరిగిపోయాయని పవన్ కళ్యాణ్ అభిప్రాయ పడినట్లు చెప్పారు.

# మీడియాపై దాడి అమానుషం

**మాజీ మంత్రి పితాని సత్యనారాయణ**



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అక్రమాలపై నిజాలను నిగ్గు చేస్తున్న మీడియా సంస్థలపై ప్రతినిధులపై భౌతిక దాడులకు పాల్పడటం హేయమైన చర్యని మాజీమంత్రి ,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండలం చినమల్లం మండలంలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను బుధవారం మధ్యాహ్నం నుండి నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో మీడియా ఫోర్త్ ఎస్టేట్ గా ఉందని అటువంటి పత్రికల మీడియా స్వేచ్ఛలను కాలరాస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.మీడియా సంస్థల ప్రతినిధులకి భద్రత కల్పించలేని ప్రభుత్వం ప్రజలకు రక్షణ ఎక్కడ కనిపిస్తుందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా? రాచరికమా? అంటూ ప్రశ్నించారు. అడుగడుగునా ప్రజాభిమానం పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు రాబోయేది జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వమే అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆగడాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. భూదందా, ఇసుక దోపిడీ ,మద్యం దోపిడీ, అరాచక కార్యక్రమాలకు అడ్డాగా ఆంధ్రప్రదేశ్ ను మార్చారని విమర్శించారు. త్వరలోనే ప్రజాస్వామ్య పరిరక్షణ లో భాగంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలసి తిరిగి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎన్నికల కురుక్షేత్రంలో వైకాపా ప్రభుత్వాన్ని ఓడించటం ఖాయమనిఅన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ టిడిపి మండల అధ్యక్షుడు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ గుత్తుల లోకేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆకుల శివగుణప్రసాద్ ,జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య,ఎంపీటీసి గ్రామ పార్టీ అధ్యక్షులు బొక్క ఏడుకొండలు, సెక్రెటరీ నెక్కంటి వెంకటేశ్వరరావు ,సర్పంచ్ చిట్టూరి సుబ్రమణ్యం, జనసేన పార్టీ అధ్యక్షులు బండారు నరేష్ ,మారుముఖం సతీష్, పోలనాటి వీర సుబ్రహ్మణ్యం, బొక్క త్రిమూర్తులు ,సర్పంచులు చింతపల్లి గనిరాజు ,నక్క శ్యామల సోనీ ,క్లస్టర్ ఇంచార్జ్ మన్నె రమేష్ ,యూనిట్ ఇంచార్జ్ నెక్కంటి నాగేశ్వరరావు ,బొక్కా శ్రీనువాస్ ,మండల తెలుగు మహిళానాయకురాలుగుబ్బలకృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు వైసీపీ అభ్యర్థిని నేనే -ఎమ్మెల్యే వెంకట ప్రతాప్



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:**రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో నూజివీడు వైసీపీ అభ్యర్థిగా నేనే పోటీ చేస్తున్నానని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తెలిపారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం మండల స్థాయిలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన వివరిస్తూవాలంటీర్లకు పురస్కారాల అందజేశారు.వాలంటీర్ల సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే రానున్న కాలంలో వాలంటీర్ల వ్యవస్థ మరింత భలోపేతమని,రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలన్న ఉద్దేశ్యంతో అలాగే పురసేవలను స్థానికంగా తమ నివాస ప్రాంతా ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు జగన్ మోహన్రెడ్డి ప్రభుత్వం,దేశంలో ఎక్కడా ఎన్నడూ లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని,సచివాలయ సేవలను ప్రజల ముంగిటకు, గడప చెంతకు తీసుకురావడానికి, ప్రజలకు అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌరసేవలను అందించేందుకు ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.వీరంతా స్వచ్ఛంద సేవకులు గా ఉంటూ, ప్రజలకు తలలో నాలుకగా, సేవలను అందిస్తున్నారు. ఉత్తమ సేవలను అందించిన వాలంటీర్లను ప్రభుత్వం గుర్తించి సేవా మిత్రా, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలను, నగదును అందించడం జరుగుతున్నదని తెలిపారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని, సచివాలయాల పరిదిలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పురస్కారాలు, ప్రశంసాపత్రాలు, నగదు అందజేశారు. వాలంటీర్ల సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలలో సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. వాలంటీర్లు అందించే సేవలు మరువలేనివని, వారు కుటుంబంలో సభ్యులలాగ, మమేకమైపోయారని పేర్కొన్నారు. వీరి సేవలను గుర్తించి వరుసగా ప్రతి ఏడాది పురస్కారాలను, నగదును అందజేస్తున్నామన్నారు. భవిషత్తులో వాలంటీర్ వ్యవస్థను మరింత భలోపేతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెరిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అతి పార్వతి, ఎంపీపీ గొళ్ళ అనూష ఇస్సాకు, జడ్పిసి పిన్నిబోయిన వీరబాబు, మండలవైసీపీకన్వీనర్ పల్లగాని నరసింహారావు, ఎంపీడీవో పీశాముల్, తహసిల్దార్ మృత్యుంజయరావు, మండల స్థాయి అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బ్యాంక్ చైర్ పర్సన్‌లు, సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పక్షపాతం లేకుండా ఎన్నికల ప్రవర్తనా నియమావళి

**అధికారుల శిక్షణలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ**




**భీమవరం, మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశం నందు బుధవారం సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణా తరగతులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఎంతో కీలకమైంది అన్నారు.నోటిఫికేషన్ విడుదల అయిన వెంటనే ఎం.సి.సి అమల్లోకి వస్తుందని, కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు వరకు అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఎం సి సి అమలును అన్ని రాజకీయ పార్టీలకు నిష్పక్షపాతంగా అమలు చేయాలన్నారు.ఎన్నికల ప్రచారాన్ని 48 గం.ల లోపు కచ్చితంగా ముగించాల్సి ఉంటుందన్నారు. అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు ఎంసిసి వర్తిస్తుందన్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే కార్యాలయాల్లో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలను, సంక్షేమ పథకాల ఫ్లెక్సీలను కచ్చితంగా తొలగించాల్సి ఉంటుందన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పొలిటికల్ పార్టీల ఫ్లెక్సీలు తొలగింపు, రాజకీయ నాయకుల విగ్రహాలను వస్త్రంతో మూసి ఉంచడం చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రచార కరపత్రాల పై ప్రింటింగ్ ప్రెస్ అడ్రెస్ ఉందా లేదో క్షుణ్ణంగా పరిశీంచాలన్నారు. తాగునీటి ట్యాంకర్లపై ఫోటోలు గాని, పేర్లు గాని ఉంటే వాటిని కచ్చితంగా కప్పి ఉంచాలన్నారు. హెలిప్యాడ్స్, ఫంక్షన్ హాల్స్ వినియోగించుకునుటకు అన్ని పార్టీలకు సమాన అవకాశాలను ఇవ్వాలని స్పష్టం చేశారు. పార్టీలు పలు ప్రలోభాలకు పాల్పడుతున్న సమాచారం అందితే వెంటనే తనిఖీ చేసి, వస్తువులను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై కేసు బుక్ చేయాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటరు డా.యస్ కీర్తి కిరణ్, పురపాలక సంఘం కమీషనర్లు, యంపిడివోలు, అసిస్టెంటు మాస్టర్స్ ట్రైనర్స్, జిల్లా కలెక్టరు కార్యాలయం పరిపాలనా అధికారి పిహెచ్ జిఆర్ పాపారావు, ఎలక్షన్ తహశీల్దారు సి హెచ్ దుర్గా ప్రసాదు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, వివిధ శాఖల ఎలక్షన్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చేపల చెరువులో విష ప్రయోగం

**రూ.14లక్షల 50వేల నష్టం**





**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** ద్వారకాతిరుమల మండ లంలోని గుండు గోలనుగుంట గ్రామంలో గ్రామ పంచాయతీకి చెందిన చాపల చెరువును గ్రామస్తుడు వెంకన్న బాబు నాలుగున్నర లక్షలకు లీజుకు తీసుకుని చాపలను గత ఆరు నెలల నుండి చాపలను పెంచుతున్నాడు. అయితే మంగళవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు చెరువు పై విష ప్రయోగం చేశారు.చాపల రైతు వెంకన్న బాబు బుధవారం ఉదయం చేపలకు మేత వెయ్యటానికి వెళ్ళగా నీటిపై తేలాడుతున్నాయి. అయితే వెంటనే గ్రామస్తులకు తెలిపాడు గ్రామస్తులు వచ్చి పరిసరాలను పరిశీలించి చూడగా విష ప్రయోగానికి ఉపయోగించిన డబ్బాలు చెరువుగట్టు పైన చెరువులోనూ ఉండటం గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు లీజ్‌తో పాటు 14 లక్షలు 50 వేల రూపాయలు నష్టం వాటిల్లినట్టు చాపల రైతు వెంకన్న బాబు తెలిపాడు.వెంటనే విషపు ప్రయోగానికి కారణమైన వారిని శిక్షించాలని, అలాగే ప్రభుత్వం తరఫున తనకు ఆర్థిక సహాయం చేయాలని రైతు వెంకన్న కన్న బాబు కోరుతున్నాడు.




## రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన

**ఎమ్మెల్యే డిఎన్ఆర్, ఎమ్మెల్సీ జయ మంగళ**

**కలిదిండి,మేజర్‌న్యూస్ :** శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కలిసి కలిదిండి మండలం దుంపలకోడుదిబ్బా లో 1.21 కోట్ల రూపాయల నిధులతో ( 66 లక్షలు జల్ జీవన్ మిషన్, 30 లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం మరియు 25 లక్షలు డి ఎం ఎఫ్ ) మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న మంచినీటి రక్షిత పథకం ప్రారంభోత్సవమునకు ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శిలాఫలకమును ఆవిష్కరించారు. రక్షిత మంచిటి పథకం ద్వారా వచ్చిన ఈ స్వచ్ఛమైన నీటిని ఉపయోగించి తమ ఆరోగ్యాలను సంరక్షించుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, తిరుమాని రమేష్, కొల్లాటి సత్యనారాయణ, కూసంపూడి కనక దుర్గారాణి, నంబూరి శ్రీదేవి, ముంగర నరసింహారావు, సయ్యపురాజు గుర్రాజు, సాగి చిన్నబ్బాయి రాజు , సర్పంచ్ గండికోట ఏసుబాబు, గాదిరాజు కిట్టు, తదితరులు పాల్గొన్నారు.


## అరట్ల కట్టలోకాంగ్రెస్ ప్రచారం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండలంలో లంకలకోడేరు, కాపవరం,చిక్కాలగ్రామాల్లోకాంగ్రెస్ నాయకులుఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కొలుకులూరి అర్జున్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి రావడం పార్టీకి మరింత బలం చేయకూడదని అన్నారు, ఈ కార్యక్రమంలో రక్కాల బన్నీ పాల్, రావు సుబ్రహ్మణ్యం, బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు

# దోచుకోవడం,దాచుకోవడం జగన్ పాలసీలు

**- మనుషులతో ఎలా మసలాలో నేర్పింది భీమవరం**
**- జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జగన్ పుణ్యమాని కులాలు, మతాలు, ప్రాంతాలు, కుటుంబాల మధ్య చిచ్చు పెడ్తున విష సంస్కృతి రాష్ట్రంలో వచ్చిందని,దీనికి చెక్ పెట్టకపోతే మధ్య యుగాల నాటి పరిస్థితులు వస్తాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ బుధవారం భీమవరం విచ్చేశారు.

ఈ సందర్భంగా నిర్మల పంక్షన్ హాలులో జరిగిన జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ముఖ్య నాయకులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రామమనోహర్ లోహియా వంటి నాయకుల స్పూర్తితో మనం ముందుకెళ్లలన్నారు.


జగన్‌తో వ్యక్తిగత విభేదాలు లేవని కాని ఆయన అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తున్నానన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే అన్ని పక్షాలను కలుపుకుని వెళ్తున్న నేపద్యంలో భీమవరం ఇప్పటి వరకు రాలేకపోయాయని ఆయన వివరణ ఇచ్చారు. మనుషులతో ఎలా మసలాలి,సమస్యలను వారి నుంచి ఎలా తెలుసుకోవాలన్నది నాకు భీమవరం నేర్పించిందని ఆయన గుర్తు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక దోచుకోవడం దాచుకోవడం మాత్రమే చేశాడని సుస్థిర అభివృద్ధి లేదని చివరికి అన్నదమ్ములు మధ్య, కుటుంబాల మధ్య చిచ్చు పెట్టాడని,అది తన కుటుంబానికి కూడా చుట్టుకుందని ఆయన విమర్శించారు. ఎమ్మెల్సీ అనంత బాబు తన డ్రైవర్ మృతదేహాన్ని డోర్ డెలివరీ చేశాడంటే ఆ తెగింపు ఎక్కడ నుంచి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

చివరికు అనంత బాబు జైలు నుంచి బయటకు వచ్చాక బాస్ ఈజ్ బాక్ అని వైసిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయని మనం సమాజానికి ఏ సందేశం ఇస్తున్నామని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం-జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని, సమ సమాజ స్థాపన,సమాజ నిర్మాణమే ధ్యేయంగా ఎన్నికల్లోకి వెళ్లాలని, అప్పుడు జగన్ కనిపించడని పవన్ కళ్యాణ్ అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన అద్యక్షుడు కొటికలపూడి గోవిందరావు అద్రక్షతన జరిగిన కార్యక్రమంలో పిఏసి సభ్యులు కనకరాజు సూరి, జిల్లా నాయకులు, నియోజకవర్గం ఇన్‌ఛార్జలు పాల్గొన్నారు.

# అగ్రి ల్యాబ్‌తో తీరనున్న రైతుల కష్టాలు

**ప్రభుత్వ విప్ ముదునూరి**



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :**ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌లతో రైతులు కష్టాలు తీరునున్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.అన్నదాతలు నకిలీ విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రభుత్వం నిర్మిస్తుందని ఆయన అన్నారు. బుధవారం స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డు ఆవరణలో రూ.1.22 లక్షలు నాబార్డు నిధులతో నిర్మించిన డా:వైయస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ నాణ్యత పరీక్షలకు భరోసా కల్పిస్తాయని అన్నారు. ఇప్పటికె గ్రామీణ ప్రాంతాల్లో ఆర్బికేలు రైతులుకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. నాసిరకం ఇన్ పుట్స్ బారిన పడకుండా ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది అన్నారు. రైతులు సొంతంగా చేసుకున్న విత్తనాలు కాకుండా ఎరువులు, పురుగు మందులు, చేపలు ,రొయ్యలు చెరువులకు సంబంధించిన అన్ని రకముల టెస్టులను రైతులు ఉచితంగా పొందవచ్చు అన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా నరసాపురం నియోజకవర్గంలో సుమారు రూ:1.50, కోట్లతో అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ నిర్మించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ భవనములో విత్తనములు, ఎరువులు, పురుగు మందులు, టెస్టులు చేసేలా గ్రౌండ్ ఫ్లోరు, చేపలు, రొయ్యలు చెరువుల కు సంబంధించిన టెస్టులు చేసేలా మొదటి అంతస్తు నిర్మించడం జరిగింది అన్నారు. గతంలో రైతులు భూసార పరీక్షలు చేయుటకు డబ్బులు ఖర్చు చేసుకునే వారన్నారు.ఇకపై ఎటువంటి ఖర్చు లేకుండా ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ల ద్వారా భూసార పరీక్షలు ఉచితంగా పొందవచ్చని అన్నారు.



ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు అన్ని విధాల ప్రోత్సాహాలను అందిస్తుందని అన్నారు. రూ:13,500, రైతు భరోసా, బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీకే రుణాలు, ఇన్ పుట్స్ సబ్సిడీ, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు వెనువెంటనే స్పందించిరైతులనుఆదుకోవడం జరుగు తుందని అన్నారు. గతంలో ఏప్రభుత్వాలు రైతుకి ఇంత ప్రాధాన్యతను ఇవ్వలేదని అన్నారు.ప్రభుత్వంఅందుబాటులోకి తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లను రైతులు సద్వినియోగంచేసుకునికొత్త నైపుణ్యంతో అధునాతన పద్ధతులను ప్రారంభించి వ్యవసాయంలో లాభసాటి పొందాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజుసూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బలరాధాకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, జెడ్పిటిసిలు బొక్క రాధాకృష్ణ,తిరుమని బాపూజీ, ఎంపీపీ మైలా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఆత్మ కమిటీ చైర్మన్ కడలి రాంబాబు, ఎంపీటీసీ దాయం వెంకట్రావు, పోలీస్ గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ పోలి శెట్టి గోపీనాథ్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్‌వివిఎస్ ప్రసాద్, వ్యవసాయశాఖ ఏడి ఈదా అనిల్ కుమారి, ఏవోలు రాజశేఖర్,అబ్దుల్ రహీం, ఎఫ్‌డిఓలు ఏడి. ఏడుకొండలు, ఏడుకొండలు,కొల్లాటి భారతి, అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్‌లు, వ్యవసాయ శాఖ,మత్స్య శాఖ,మార్కెట్ యార్డ్ కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## మీడియా ప్రతినిధులపై దాడి యావత్ పత్రికాస్వేచ్ఛకు తీవ్ర విఘాతం

**ప్రజాసమస్యలు ఎత్తి చూపే జర్నలిస్టులు భవిష్యత్తులో కనుమరుగవుతారు?**

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కైకలూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీనిర్వహించారు. ఇటీవల జర్నలిస్టులపై జరిగిన దాడులను అరికట్టాలని పాత్రికేయులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేస్తూ గాంధీబొమ్మ సెంటర్ నుండి ప్లకార్డులతో ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ యస్ పోతురాజు కి, టౌన్ పోలీస్, రురల్ సిఐ కృష్ణ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు.ర్యాలీలో జర్నలిస్టుల పై దాడులు నశించాలని,దాడులకు పాల్పడిన వారిని తక్షణమే శిక్షించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం! బహిరంగ సభలో ఫోటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ కార్యకర్తలు మూకమ్ముడిగా దాడికి పాల్పడ్డారని,అదేవిధంగా కర్నూలులో ఈనాడు కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడి చేసి మీడియాసిబ్బందినిభయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టువంటిదన్నారు. ఏలూరుజిల్లా చింతలపూడిలో రా కదలిరా సభలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీడియా విలేకర్ల ఫోన్లులాక్కొని బెదిరించడం మంచిదిపద్ధతికాదని గుర్తుచేశారు.ప్రజాస్వామ్యవ్యవస్థలో నాల్గోవ స్తంభంగా పిలువబడుతున్న మీడియాపై అప్రజాస్వామికంగా,అరాచకంగాదాడిచేసితీవ్ర గాయాల పాలు చేశారు. పత్రికా ప్రతినిధులపై దాడి యావత్ పత్రికాస్వేచ్ఛకు తీవ్ర విఘాతంగా ఉంది. ఇది పిరికిపంద చర్య అని ఇలా అయితే ప్రజాసమస్యలుఎత్తిచూపే జర్నలిస్టులు భవిష్యత్తులో కనుమరుగవుతారని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే ఏలూరు జిల్లా సంయుక్త కార్యదర్శి పెద్ది సురేష్, జిల్లా కార్యదర్శి కురెళ్ళ కిషోర్, సభ్యులు నరహరిశెట్టి శ్యాంబాబు, ముదినేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, సీనియర్ పాత్రికేయులు విపాల్‌రాజు, శాంత రాజు,జి సర్వేశ్వరరావు,నిక్కు శంకర్,ఇక్బాల్,జి.దుర్గారావు,తరుణ్, తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## రాజ్యసభ మెంబర్ వైవి సుబ్బారెడ్డి శుభాకాంక్షలు




**తాడేపల్లి, మేజర్‌న్యూస్ :** రాజ్యసభ మెంబర్ వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా తాడేపల్లిలో నివాసంలో కలసి శుభాకాంక్షలు తెలిపిన నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు. 2వ సారి రాజ్యసభ మెంబర్గా ఎన్నికవ్వటం చాలా సంతోషమని అన్నారు. వైవి సుబ్బారెడ్డి నీతి నిజాయితీకి నిలువుటద్దమని, పేదల కోసం నిరంతరం పోరాటం చేసే నాయకుడని,ఆయనను రెండోసారి పెద్దల సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు.గతంలో ఎంపీగా ఉన్నా వైవి సుబ్బారెడ్డి అనేక సంఘ సంస్కరణలు తీసుకొచ్చారని,తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా కూడా పేదలకు అనేక మార్పులు తీసుకొచ్చిన మహనీయులని వర ప్రసాదరావు కొనియాడారు.

## స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో దంత పరీక్షలు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో " హెల్తీ యూత్ ఫర్ హెల్తీ ఇండియా" కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు బుధవారంమండలంలోని తూర్పు తాళ్లు గ్రామంలో విష్ణుదంత వైద్య కళాశాల అండ్ హాస్పిటల్ భీమవరం వారిచే ఉచిత దంత వైద్య శిబిరము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ ఏ.శ్రీహరి ప్రిన్సిపల్ ఎస్. సురేష్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీ చైతన్యరామ్ ఎమ్.డి.ఎస్, డాక్టర్ బి.దివ్య భవాని ఎం.డి.ఎస్ వారి ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడలి పెద్ది లక్ష్మీ, ఉపసర్పంచ్ పులపర్తి నాగరాజు, పి.రాంబాబు కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.మాణిక్యాలరావు, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


# వైసీపీకి రాజీనామా చేసిన కమ్మ శివరామకృష్ణ



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ విధానాలతో ఏకీభవించలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆ పార్టీమాజీ రాష్ట్ర కార్యదర్శి కమ్మ శివరామకృష్ణ ప్రకటించారు. బుధవారం శ్రీరాంనగర్ లోని ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమరావతి కోసం 35 వేలు ఎకరాలు పచ్చని పంట పొలాలను రైతులు మనకు మంచి రాజధాని వస్తుందనే ఆశతో ఇస్తే వారి కంట కన్నీరు కార్చారని,అది చూడలేకపోయానని, రైతుగా ఆవేదన చెందానని వివరించారు. మన రాష్ట్రానికి రాజధాని అని చెప్పుకోవటానికి ఏమి లేని పరిస్థితి కనబడుతుందని పేర్కొన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పోలవరం కోసం కాలువలు త్రవ్వించి, పోలవరం ప్రాజెక్టు నిర్మించి రైతుల కళ్ళల్లో ఆనంద భాష్పాలను చూడాలని కోరుకున్నారని, జగన్ పాలనలో అది నెరవేరలేదని తెలిపారు. చంద్రబాబు నాయుడు పోలవరం లేటవుతుందనే ఉద్దేశ్యంతో పట్టిసీమ ఎత్తి పోతల పథకాన్ని నిర్మించి ఆ కాలువల ద్వారా రైతులకు నీరందించారని తెలిపారు.ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి పోలవరాన్ని పూర్తి చేసి సాగు, తాగు నీరందిస్తారని ఆశించానని,అదీ జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా గురించి కేంద్రం వద్ద సీఎం జగన్ పల్లెత్తు మాటకూడా మాట్లాడ లేదని శివరామకృష్ణ వెల్లడించారు. రాష్ట్ర ప్రజలకు అత్యంత ముఖ్యమైన ఇసుక విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు శ్రామికులు, ప్రజలు పాలిట శాపాలుగా మారాయన్నారు. ఇసుక మీద ఆధారపడ్డ అనేక రంగాల వారు ఎన్నో ఇబ్బందులకు గురవు తున్నారని,ఈ విషయాలలో మనస్తాపానికి గురై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని వివరించారు. తాను ఏ పార్టీలో చేరేది త్వరలోనే చెబుతానని శివరామకృష్ణ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ కమ్మ సీతారామయ్య, గొల్లపల్లి ములగయ్య ( మురళి), బొప్పన తులసీరావు, అక్కినేని రమేష్ బాబు, సిహెచ్ రామకృష్ణ, కమ్మ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతరానికి రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ పరువు వెంకన్న ఆదర్శప్రాయుడు

**ఆర్అండ్‌బి ఎస్‌సిజి జాన్ మోషే**




**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య ప్రతిభను కనబరిచిన ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ పరువు వెంకన్న నేటి యువతకు ఆదర్శప్రాయుడని ఆర్అండ్‌బి ఎస్‌సి జి జాన్మోషే అన్నారు. బుధవారం ఉదయం పెనుమంట్ర మండలం పాలమూరులో అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం జరిగిన పరువు వెంకన్న శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రమజీవుల పరువు రాముడు నాగమ్మ దంపతులకు 1984 లో జన్మించిన పరువు వెంకన్న తమిళనాడులోని గిండి యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ను మద్రాస్‌లో కలిసి ఆయన సూచనల మేరకు వద్ద గ్రామంలో రాత్రి పాఠశాల నెలకొల్పిన దళిత విద్యా వికాసానికి పాల్పడిన మహోన్నత వ్యక్తి పరువు వెంకన్న అన్నారు. చదువుకున్న విజ్ఞానవంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన వ్యక్తి పరువు వెంకన్నని అన్నారు. విద్యతోనే అట్టడుగు వర్గాల యువతీ యువకులు అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ పరువు వెంకన్న గారిని ఆదర్శంగా తీసుకుని తమ పిల్లలను విజ్ఞానవంతులుగా తయారు చేయాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక చైతన్యాన్ని ప్రజల్లో నింపేందుకు పాలేరు వంటి సాంఘిక నాటకాలను దళిత వాడల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేసి దళిత చైతన్యాన్ని నింపిన మహోన్నత వ్యక్తి వెంకన్న అని కొరియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్‌సి క్వాలిటీ కంట్రోల్ జీవి భాస్కరరావు, ఇంజనీర్లు ఎస్ లోకేశ్వరరావు ఏ శ్రీకాంత్ డిఈ ఆర్అండ్‌బి జి సోమశేఖర్ పిట్టా కిషోర్ బాబు, బయ్యే వెంకట్రావు, చింతపల్లి గురు ప్రసాద్ సర్పంచ్ కాకర రాజేశ్వరరావు విగ్రహ నిర్మాణ కర్త గొల్ల రామకృష్ణ, సంపత్ రావు ,ప్రదీప్ కుమార్, భరత్ కుమార్ ఆర్అండ్‌బి అధికారులు సిబ్బంది దళిత సంఘ నాయకుడు పాల్గొన్నారు.

## యువజన నాయకుడు చిన మిల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ : వైయస్సార్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు చినమిల్లి చంద్రశేఖర్ ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ వి ఫ్ ముదునూరి ప్రసాద్ రాజు పరామర్శించారు. చంద్రశేఖర్ తాత చినిమిల్లి వెంకటరత్నం ఇటీవల మరణించారు.బుధవారం సీతారాంపురంలోని ఆయన నివాసంలో చంద్రశేఖర్ తో పాటు ఆయన తండ్రి మాజీ సర్పంచుల చాంబర్ ఉపాధ్యక్షులు నాగేశ్వరరావును పరామర్శించారు. ఈ సందర్భంగ చినిమిల్లి వెంకటరత్నం చిత్రపటానికి ముదునూరి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, సీతారాంపురం సర్పంచ్ దొండపాటి వెంకట్,మాజీ సర్పంచ్ అడబాల అయ్యప్ప నాయుడు, సీతారాంపురం స్కూల్ చైర్మన్ జేవిఆర్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ మాదాసు గోపాలకృష్ణ,సొసైటీ ప్రెసిడెంట్ పులపర్తి ప్రతాప్, దొంగ మోహనరావు, ఏడుకొండలు అద్దంకి బ్రహ్మాజీ,కొల్లాబత్తుల బాలు,వంగలపూడి ఏసయ్య, దొంగ శీను తదితరులు ఉన్నారు.

# ప్రజా పోరుతో ప్రజల్లోకి బీజేపీ



**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :**వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళటానికి బుధవారం కుక్కునూరు బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు తూము వెంకన్న అధ్యక్షతన జరిగిన ప్రజా పోరు యాత్ర సమావేశంలో భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు నియోజకవర్గ కన్వీనర్ మొడియం శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరు పేరుతో ప్రజల్లోకి వెళ్తామని తెలిపారు.ఈ ప్రజా పోరులో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టటమే కాకుండా,వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలియజేశారు.రానున్న సంస్థాగత ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్, పోలవరం అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిల గెలుపే లక్ష్యంగా పార్టీ కేడర్ పని చేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తామని ఆయన అన్నారు.స్థానిక సమస్యలు,రాష్ట్ర స్థాయి సమస్యలను ప్రజల ద్వారా ప్రజా పోరు వీధి సభలలో తెలుసుకోవటమే కాకుండా, వాటి పరిష్కారం కొరకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రయత్నం చేస్తామని అన్నారు.గత వారం పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాలను ఇంటింటా అందజేశామని,గురువారం నుంచి కుక్కునూరు మండలంలో ప్రజాపోరుయాత్ర ఉంటుందని అన్నారు.ప్రతీ మండలంలో రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రజా పోరు యాత్రను విజయవంతం చేయాలనికార్యకర్తలకుపిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు తూము వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి వెలకం బాలక్రిష్ణ,మైసాక్షి రాము,గౌరవ అధ్యక్షులు వాడపల్లి లక్ష్మణా చార్యులు,జిల్లా కార్యదర్శి వరలక్ష్మి,ఎస్టీ మోర్చాఅధ్యక్షులు సున్నం మహేష్,నాయకులువీరచారి,బిట్టాఅప్పారావు,మడకం నాగరాజు, పొక్కుల నాగేశ్వరరావు,శేషు, మల్లు స్వామి, నిరంజన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు వికలాంగులకు అనుకూలంగా ఉండేలా చూడాలి

**పోలవరం డిఎస్ పిఎం సురేష్ కుమార్ రెడ్డి ఆదేశం**



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు ఏర్పాటులో వికలాంగులు, వృద్ధులకు అనువుగా ఉండేలా చూడాలని పోలవరం డిఎస్పి ఎన్ సురేష్ కుమార్ రెడ్డి సూచించారు.బుధవారం జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఓటు వేసేందుకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు అనుకూలంగా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగుచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు .ఈయనతో పాటు జీలుగుమిల్లి తాసిల్దార్ ఆర్‌వి వెంకటేశ్వరరావు,ఎస్సై విచంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## 9న నర్సాపురంలో జాతీయలోక్ అదాలత్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు నరసాపురం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కోర్టుల ప్రాంగణంలో మార్చి నెల 9వ తేదీన "జాతీయ లోక్ అదాలత్" జరుగుతుందని పదవ అదనపు జిల్లా జడ్జి,సంస్థ చైర్మన్ పి విజయ దుర్గ తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న అన్ని సివిల్ కేసులు, ఫైనాన్స్ కంపెనీ కేసులు, రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, చెక్కు బాకీ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, మనోవర్తి, గృహ హింస కేసులు, బ్యాంకు, బి యస్ యన్ యల్ మొండి బాకీ కేసులు,తదితర కేసులు రాజీ చేసుకోవచ్చున్నారు. సివిల్ కేసు రాజీ అయితే ఇదివరకే కట్టిన కోర్టు ఫీజు వాపసు వస్తుందన్నారు. లోక్ అదాలత్ లో రాజీ అంతిమ తీర్పు కాబట్టి అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఉండదన్నారు.కావున కక్షిదారులు పై విషయాలను దృష్టిలో ఉంచుకుని తమ కేసులను రాబోయే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా తమ విలువైన కాలాన్ని, వ్యయాన్నిఆదా చేసుకుని, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవలసినదిగా చైర్మన్ పివిజయ దుర్గ తెలియజేశారు.

## 23న టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్ -3 పోస్టుకు దరఖాస్తుల పరిశీలన

**-జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయములో ఒక ఏడాది పాటు తాత్కాలిక ఒప్పంద ప్రాతిపదికన పనిచేయు నిమిత్తం 5 టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 పోస్టుల భర్తీ చేయుటకు ఏలూరు జిల్లా అధికారిక ఆన్‌లైన్ వెబ్‌సైట్ నందు ఈ నెల 13న జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్,ఏలూరు వారు నోటిఫికేషన్ జారి చేసి ఈ నెల 20తేది నాటికి సాయంత్రం 3:00 గంటలకు వరకు మాన్యువల్ దరఖాస్తులు స్వీకరించడమైనదని, టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 పోస్టుకు దరఖాస్తు చేసిన 137 మంది అభ్యర్దులు అందరు దరఖాస్తుకు జతచేసిన పత్రములకు సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రములతో సహా ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయంలో ఈ నెల 23వ తేదిన ఉదయం 10.గంటల నుండి సాయంత్రం 3 గం.ల వరకు వారి ఒరిజినల్ ధ్రువపత్రములు పరిశీలనకు తప్పకుండా హాజరు కావలసినదిగా జిల్లా ఎంపిక కమిటి చైర్మన్,జిల్లా సంయుక్త కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు.

## నాబార్డ్ అధికారుల బృందం పర్యటన



ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లాలో కౌలు రైతులకు రుణాలు మంజూరు,కౌలు కార్డులు పంపిణీ జరిగిన విధానాన్ని,కౌలు రైతులకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం ముంబాయి నుండి నాబార్డ్ అధికారుల బృందం ఏలూరు జిల్లాకు రావడం జరిగిందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ తెలిపారు. ఈ బృందంలో నాబార్డ్ ప్రధాన కార్యాలయ మేనేజర్లు బెంజిమెన్ థామస్,అరవిందకుమార్,కన్సల్టెంట్ ప్రణవ్ ఖత్రి, నాబార్డ్ ఎపి ఎజిఎం సమరక్ మెహంతి,ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి కార్యాలయ సిబ్బందితో, పెదవేగి మండలం కొప్పాక గ్రామంను సందర్శించి అక్కడి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని కౌలు రైతులతో ముఖాముఖి నిర్వహించారన్నారు. అనంతరం కొప్పాక బ్యాంక్ నందు కౌలుదారులకు రుణాలు మంజూరు చేసిన విధానాన్ని వారి పరిశీలించడం జరిగిందని రామకృష్ణ తెలిపారు. ఈ బృందంతోపాటు నాబార్డ్ డిడిఎం అనీల్ కాంత్, ఎల్డిఎం డి. నీలాద్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టిడిపి ఇంచార్జ్ బొరగం



టి.నరసాపురం,మేజర్‌న్యూస్ : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగు దేశం పార్టీ పోలవరం నియోజకవర్గం ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని వల్లంపట్ల పంచాయతీ శింగరాయపాలెంలో టిడిపి ఆద్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికి తిరిగి తెలుగు దేశం పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వర రావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, జోనుబోయిన సోంబాబు,సందేపూడి సాయి, కాల్నీడి రాంబాబు, సాధనాల బుజ్జి బాబు, పేరుబోయిన అప్పలరాజు,గుండం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయండి

**- పాలకొల్లు వైసిపి ఇంచార్జ్ గుడాల గోపి**



పాలకొల్లు ,మేజర్‌న్యూస్: పట్టణంలో 22 వార్డ్ కొత్తపేట కాలనీలో జగనన్నతో జనం గోపన్నతో మనం కార్యక్రమం చేపట్టారు, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అభివాదం చేస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి చూసి తనకు ఓటు వేయాలని ఓటర్లను గుడాల గోపిఅభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రతి గడప గడపకు వెళ్లి నేరుగా ప్రజలతో వారి ప్రధాన సమస్యలు తెలుసుకొని ఎక్కడి సమస్యను అక్కడే అధికారులతో మాట్లాడి వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వార్డులో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే మీ గోపన్న ఉన్నాడని ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో మీకు అందుబాటులో ఉంటానని, పాలకొల్లు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ గుడాల గోపి భరోసా కల్పించారు. వార్డులో మహిళలు హారతితో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సాలదేవి నరసయ్య, పాలకొల్లు పట్టణం అధ్యక్షులు చందాక సత్తిబాబు,రాష్ట్ర మహిళల సెక్రెటరీ మద్దా చంద్రకళ , జిల్లా జెసిఎస్కన్వీనర్ ఖండవల్లి వాసు అడబాల వెంకటరమణ , టౌన్ సోషల్ మీడియా కోకన్వీనర్ బాకూరి నీరంజాన్, కెల్లా దుర్గ రావు పాలకొల్లు టౌన్ యూత్ అధ్యక్షులు మానుకొండ శ్రీను బాబు,టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట రాజు, టౌన్ బీ సీ అధ్యక్షులు గేదెల నరసింహ రావు, టౌన్ వార్డ్ ఇన్చార్జులు పిల్ల శ్రీనివాస్, బండి రమేష్ రామాంజుల పెద్ద మధు, తలువూరి భుజంగారావు, శీలం సూరిబాబు,ఇజ్జడా చిన్న బాబు, యడ్ల సత్యనారాయణ,యాతంనానాజీ, జమ్మూ కాశీ విశ్వనాథం,శిడగం కిరణ్ దేవస్థానం చైర్మనులు పెద్దగోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాస్ గవర్నమెంట్ హాస్పిటల్ బోర్డు మెంబెర్ చినిమిల్లి గణపతి రావు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ జోగి వెంకటేశ్వరావు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- ప్రభుత్వ బాలికల వసతి గృహం ప్రారంభించిన ఎంపి,జిల్లా కలెక్టర్**





కామవరపుకోట,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తున్నట్లు ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ తెలిపారు.బుధవారం కామవరపుకోట మోడల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సాంఘీక సంక్షేమ శాఖ,కాలేజియేట్ ఎడ్యుకేషన్‌తో నిర్మించిన ప్రభుత్వ సాంఘీక సంక్షేమ కళాశాల బాలికల నూతన వసతి గృహాన్ని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు విద్యార్థులనుద్ధేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధితోపాటు విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేసిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీగోడ ఏర్పాటు చేయడానికి ఎంపి నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరుచేస్తారని తద్వారా ప్రహరీగోడను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యకు కల్పిస్తున్న అనేక సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు నాణ్యతగల విద్యను, భోజన వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు వారు హాస్టల్ గదులను ఏర్పాటు చేసిన పర్నిచర్ ను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో ముఖా ముఖీగా మాట్లాడారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెడి భానుప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయబాబు, వార్డెన్ అంజనా,స్థానిక ప్రముఖులు విజయరాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## వైభవంగా మాతృ భాషా దినోత్సవం



ఏలూరు,మేజర్‌న్యూస్ :సాహిత్య మండలి, గరికపాటి ఆర్ట్స్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సాహిత్య మండలి పుల్లా భొట్ల శ్రీ రామ మూర్తి ప్రాంగణంలో మాతృ భాషా దినోత్సవం నిర్వహించారు. సభకు గరికపాటి కాళిదాసు అధ్యక్షత వహించి మన తెలుగు భాష గొప్ప తనాన్ని ,భాష మాదుర్యత గురించి తెలియచేశారు. ముఖ్య అతిధిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఏలూరు పట్టణ అధ్యక్షులు కాకర్ల శ్రీనుసాహిత్య మండలి ముఖ్య అతిధిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఏలూరు పట్టణ అధ్యక్షులు కాకర్ల శ్రీను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్నేహం అసోసియేషన్ అధ్యక్షులు అంబికా రాజా భాషను బతకనివ్వండి అంటూ ఆవేదన తెలియజేశారు. సభా వ్యాఖ్యాతగా గురు శర్మ కార్యక్రమాన్ని రక్తి కట్టిస్తూ పదిమంది కళాకారులతోపాటు ఆయన కూడా ఒక పేరడీ పాటను పాడి ఆకట్టుకున్నారు సాహిత్య మండలి ప్రధాన కార్యదర్శి పుల్లాబట్ల పురుషోత్తం సాహితీవేత్త గంగాధర చేనులు శ్రీహరికోటి ఉమాశైలజ, సత్యవాణి, ఖాజావలి తదితరులు హాజరయ్యారు.

## అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని పంగిడిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 1952లో మాతృభాష పరిరక్షణ కోసం తూర్పు పాకిస్తాన్ లో నలుగురు విద్యార్థులు ప్రాణ త్యాగం ఫలితంగా ఈ మాతృ దినోత్సవం 2000 సంవత్సరం ఫిబ్రవరి 21 నుండి ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని మన మాతృభాష అయిన తెలుగును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన తెలిపారు. తెలుగు పండిట్ మద్దాల పెద్దిరాజు ఇటాలియన్ ఆఫ్ ద ఎర్త్‌గా దేశ భాషలందు తెలుగు లెస్సగా కీర్తించబడిన మన తెలుగు భాష అమృత భాష అని ప్రపంచ భాషలలో తెలుగు భాష ప్రత్యేక స్థానం నిలిచిందని అయితే పరభాష యోధులు తెలుగును విశ్వవించుతుందని మాతృభాష అస్తిత్వం కోల్పోతే మానవజాతికే ముప్పు వాటిల్లుతుందని తెలుగు భాషను అమ్మలా భావించి కాపాడుకోవాలని ఆయన కోరారు. శిక్ష పుస్తకాలను బహిష్కరించారు. పద్య పటము వ్యక్తిత్వం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరణ



భీమడోలు,మేజర్ న్యూస్ : భీమడోలు మండలంలో ఖాళీగా ఉన్న ఏడు గ్రామ వాలంటీర్ల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వర్ణలత తెలిపారు. దీనిలో భాగంగా ఆగడాల లంక, అంబరుపేట, పోలసానిపల్లి, సూరప్పగూడెం, భీమడోలు నెంబర్ 2, గుండు గొలను నెంబర్ 3, చెట్టున్నపాడు సచివాలయాల్లో ఒక్కొక్కటి వంతున పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు. ఆసక్తిగల దరఖాస్తుదారులు ఈనెల 25వ తేదీలోగా యు ఆర్ ఎల్ విధానములో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 27వ తేదీన దరఖాస్తుదారులకు ముఖాముఖి నిర్వహించి అభ్యర్థులను ఖరారు చేస్తామన్నారు. దరఖాస్తుదారులు తమ ఫోన్ నెంబర్లను సచివాలయ డిజిటల్ సహాయకులకు ముందుగా అందజేయాలని తెలిపారు. పోస్టుల భర్తీలో రిజర్వేషన్, ఇతర నిబంధనలను వర్తిస్తాయని చెప్పారు.

## 23న భీమడోలులో 'విద్యుత్' పరిష్కార వేదిక

ఏలూరు,మేజర్‌న్యూస్ : విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఈ నెల 23వ తేదిన ఉదయం 10:30ని నుండి 01:00 వరకు భీమడోలు గ్రామములో విసి కన్వెన్షన్ హాల్ వద్ద నిర్వహించనున్నామని ఏపీఈపీడీసీఎల్ ఏలూరు ఈఈ జెపిబి నటరాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫోరం చైర్ పర్సన్, కన్స్యూమర్ గ్రీవెన్సెస్ ఫోరమ్. విశ్రాంత న్యాయమూర్తి డా.బి.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో భీమడోలు సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ తమ సమస్యలతోపాటు నిర్వహణపై సూచనలు అందించాలని నటరాజన్ కోరారు.

# పిఎం సామాజిక భద్రతా పథకాలపై అవగాహన



మండవల్లి,మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన,సురక్ష బీమా యోజన పథకాలు దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఇండియన్ బ్యాంక్ మండవల్లి శాఖ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. మండవల్లి గ్రామానికి చెందిన యార్లగడ్డ ఎస్తేరురాణి(41) 2 నెలల క్రితం పిఎం జెజెబివై పథకంలోచేరి గుండె పోటుతో మరణించగా నామినికీ రూ.2 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండలశాఖ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోప్రధానమంత్రి సామాజిక భద్రతా పథకాలపై నిర్వహించినఅవగాహనకార్యక్రమంలోదుర్గారావు,ఎల్.ఎస్. భాస్కర రావు, టి.అప్పారావు మాట్లాడుతూ మహిళలు చైతన్యంతోనే ఆ ఇల్లు ఆర్థికంగా బలపడుతుందని అన్నారు. పిఎం జెజెబివై పథకం వార్షిక ప్రీమియం కేవలం రూ.436 మాత్రమేనని,18 నుంచి 50 సం.ల లోపు వారు ఈ పథకంలో చేరటానికి అర్హులనీ,50 సం.ల,పిఎం ఎస్‌బి వై వార్షిక ప్రీమియం 20 రూపాయలు ఈ పథకంలో చేరటానికి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాలు కలిగిన వారు అర్హులు ఈ పథకంలో చేరిన వారు ప్రమాదవశాత్తు మరణం సంభవించిన లేదా అంగవైకల్యం సంభవించిన 2 లక్షల రూపాయలు వరకు అందించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుక్ కీపర్ ఝాన్సీ లక్ష్మి,తొండమల్లి లక్ష్మి ,వేమూరి సుశీల,బేబీ సరోజినీ, మద్దిరాల మేరమ్మ , నల్లమోతుల దుర్గమ్మ ,నల్లమోతుల లక్ష్మి అలాగే గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు జర్నలిస్టులతో స్నేహపూర్వకంగా ఉండాలి..

**ఫోటోగ్రాఫర్ పై దాడిని నిరసిస్తూ ధర్నా**



బుట్టాయిగూడెం, మేజర్‌న్యూస్ :దాడికి గురైన ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపైదాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని బుట్టాయి గూడెం ప్రెస్ క్లబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఫోటో జర్నలిస్ట్ పై దాడికి నిరసనగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ పవిత్రమైన జర్నలిజాన్ని అవహేళన చేయడం సమంజసం కాదన్నారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పని చేస్తారే తప్ప ఏ పార్టీకి అనుకూలం కాదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సాక్షిగా జర్నలిస్టుపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు తప్ప అడ్డుకోలేకపోయారని ఆరోపించారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే వారికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రభుత్వం రాజకీయ పార్టీలు జర్నలిస్టులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవలే జంగారెడ్డిగూడెం నికి చెందిన సీనియర్ పాత్రికేయులు శంకర్రావు, రమణ రావులపై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కృష్ణ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారిపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి జక్కుల దాసు,శీలంకృష్ణమోహన్,బాజీ,నిట్టా రవీంద్ర బాబు, నూకల క్రాంతి కుమార్, కారం భాస్కర్, గంజి మధుబాబు, మర్రి రమేష్, సరియం రామకృష్ణ, పాముల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 25న విశ్వబ్రాహ్మణ కీర్తి పురస్కారాలు

**- సంఘ అధ్యక్షులు అనుపోజు వీరవెంకట బ్రహ్మం**



ఉంగుటూరు, మేజర్‌న్యూస్: ఉంగుటూరు గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘ కమిటీ హాల్ నందు విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు అనుపోజు వీరవెంకటబ్రహ్మం అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో ముఖ్యంగా విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల ఐక్యత గురించి చర్చిస్తూ రాబోయే కాలంలో అందరూ ఐక్యతగా మెలుగుతూ సమస్యలు పరిష్కరించుకుంటూ హక్కుల కోసం కలిసి పోరాడాలని చర్చించారు. ఈ నెల 25వ తేదీన నిర్వహించే జిల్లా విశ్వబ్రాహ్మణ కీర్తి పురస్కారాలు సభకు అధిక సంఖ్యలో మండల విశ్వబ్రాహ్మణ సభ్యులంతా తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. సంఘ సభ్యులు ఎవరైనా ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నా, అనుకోని పరిస్థితుల్లో ఎవరైనా శివైక్యం చెందినట్లయితే సహృదయంతో అందరూ ఆర్థిక సహాయం చేయాడానికి ముందుండాలని నిర్ణయించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు అనుపోజు వీరవెంకట బ్రహ్మం మాట్లాడుతూ సంఘ సభ్యులంతా హక్కుల సాధనకై కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షుడు ఎర్రోజు సుబ్బయ్యాచార్యులు, ప్రధాన కార్యదర్శి నెల్లూరి రాంపండు, కోశాధికారి పుల్లూరి సత్యనారాయణ, సంఘ సభ్యులు నిడదవోలు శ్యాంప్రసాద్, గురజాపు సురేష్, కొక్కొండ చిరంజీవి, రాయలవరపు రాంబాబు, గాంధీ, మాధవ్, పెదప్రోలు వీరాచార్యులు, వివిధ గ్రామాల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజాసేవ చేస్తున్న గారపాటిని ఎంపీగా ఎన్నుకుంటే అవినీతి లేని అభివృద్ధి







**ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్**

ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్ :బిజెపి నేత గారపాటి తపన చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే, అవినీతి లేకుండా, అభివృద్ధి చేస్తారని జబర్దస్త్ ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు.జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ఆగిరిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి, సందడి చేసింది. బుధవారం ఆగిరిపల్లి మండలంలోని వట్టిగుడిపాడు, ఆగిరిపల్లి, గొల్లగూడెం, పాత ఈదర గ్రామాలలో పర్యటించి, మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, గారపాటి చౌదరి తపన ఫౌండేషన్ ద్వారా గత 16 ఏళ్లగా చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాల ను వివరించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారా వు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు తదితర కామెడీ షోతో సినీ గాయని, గాయకులు వినూత్న, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు పాడి, స్థానిక ప్రజలను అలరించారు. సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తపన ఫౌండేషన్ ద్వారా పదహా రేళ్ల గా నిస్వార్థంగా, సొంత నిధులతో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత మంచినీటి ట్యాంకర్లు, మహిళలకు కుట్టు శిక్షణ శిబిరాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గారపాటి చౌదరి సేవలపైన పలు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎం. వెంకటేశ్వరరావు, వి. స్వామి ఎం. మధు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులపై దాడులు హేయమైన చర్యలు :సిపీఐ




కుక్కునూరు,మేజర్‌న్యూస్ :నిజాలను నిక్కచ్చిగా రాస్తున్న విలేకరులపై దాడులు చేయడం హేయమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ కుక్కునూరు మండల కమిటీ డిమాండ్ చేసింది. విలేకరులపై దాడులు చేస్తున్న గుండా లకు,రౌడీలకు వారిని ప్రోత్సహించడం వంటి చర్యలకు పాల్పడుతున్న రాజకీయ పార్టీలకు, ప్రభుత్వాలకు పుట్టగత్తులుండవని సిపిఐ హెచ్చరించింది.బుధవారం కుక్కునూరులో జరిగిన సిపిఐ మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్‌కృష్ణపై,కర్నూల్‌లోఈనాడు కార్యాలయంపై,మద్దికేరలో ఆంధ్రజ్యోతి విలేకరి వీర శేఖర్‌పై వైసీపీ కార్యకర్తల దాడిని ఖండిస్తూ, ఇలా వరుసగా విలేకరులపై వైసీపీ నాయకులు చేస్తూన్న దాడులను ఖండించాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్‌చేశారు.భవిష్యత్‌లో ఇటువంటి చవకబారు చర్యలకు పాల్పడకుండా ఆయా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కొన్నె లక్ష్మయ్య వరకా శ్యామల, బాబురావు తదితరులు పాల్గొన్నారు

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం




వేలేరుపాడు,మేజర్‌న్యూస్ : మండలంలోని రుద్రం కోట గ్రామంలో బుదవారం మినరల్ వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ నాగంపల్లి స్వర్ణలత,ఉప సర్పంచ్ గుద్దేటి పావని ప్రారంభించారు.3 లక్షల వ్యయంతో ఇటీవల నిర్మించిన ఈ కేంద్రం ద్వారా గ్రామస్తులకు స్వచ్ఛ మైన తాగునీరుఅందించడంజరుగుతుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు గోదావరినది బ్యాక్ వాటర్ వలన కలుషిత నీరు తాగి అనేక అనారోగ్య ఇబ్బందులను ఎదర్కొంటున్న గ్రామస్తుల వినతి మేరకు అధికారులతో చర్చించి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ దావిద్,మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుద్దేటి భాస్కర్,షేక్ షఫీ,శ్రీనివాస్,శివ,ఎల్లేష్ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 23న పర్యావరణ పరీక్ష



పెనుగొండ,మేజర్‌న్యూస్:మార్చి 1వ తేదీ నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, 2వతేదీ నుండి ద్వితీయ సంవత్స రం విద్యార్థులకు థియరీ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయని యస్.వి.కె.పి. పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్యనారాయణ తెలిపారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 23వ తేదీ శుక్రవారం పర్యావరణ విద్యపై పబ్లిక్ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని అన్నారు. కావున ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ చదివే జనరల్, ఒకేషనల్ విద్యార్థులు తప్పనిసరిగా ఈ విషయం గుర్తించి, ఆలస్యం కాకుండా పరీక్షకు సమయానికి హాజరు కావాలని తెలిపారు. గతంలో ఇంటర్మీడియట్ చదివి ఈ పరీక్ష పాస్ కాని విద్యార్థులు కూడా ద్వితీయ సంవత్సరం హాల్ టికెట్ నెంబరుతో ఈ పరీక్షకు హాజరై ఉత్తీర్ణులు కావాలన్నారు.

**ఒకే న్యాయమూర్తి భీమవరం,పాలకొల్లు న్యాయస్థానాలలో మాతృభాషా దినోత్సవం రోజున రెండు తెలుగు తీర్పులు**



భీమవరం,మేజర్‌న్యూస్: మాతృభాషా దినోత్సవం నాడు భీమవరం న్యాయస్థానంలోనే కాక, పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పాలకొల్లు న్యాయస్థానంలో కూడా పౌర వ్యాజ్యములలో (సివిల్ కేసులలో) మాతృ భాష అయిన తెలుగులో తీర్పునిచ్చి మరొక్కసారి తన మాతృభాష అయిన తెలుగు పట్ల కృతజ్ఞత ప్రకటించారు భీమవరం లోని ప్రధాన కనిష్ఠ పౌర న్యాయమూరి (ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి) ఏకా పవన్ కుమార్. పౌరులందరికీ అటువంటి తరుణంలో భీమవరంలోని న్యాయస్థానాలలో న్యాయమూర్తిగా వచ్చినప్పటినుంచీ నేటికీ 25 తీర్పులు అందించారు.